అష్టాదశ శక్తి పీఠ స్తోత్రము







అష్టాదశ శక్తి పీఠాలు - పూర్వాపరాలు

బ్రహ్మదేవుని కుమారుడైన దక్షప్రజాపతికి 27గురు కుమార్తెలు. వారిలో ఒకరైన సతీదేవిని శివునికిచ్చి వివాహము చేసెను. ఒక యజ్ఞము జరుగుచున్న సమయంలో దక్షప్రజాపతి ఆ యజ్ఞవాటికయందు ప్రవేశించెను. అప్పుడు శివుడు తప్ప మిగిలినవారందరు గౌరవసూచకంగా లేచి నిలబడిరి. శివుని ప్రవర్తనను దక్షుడు అవమానముగా భావించి ఆగ్రహముతో నుండెను.

కాబట్టి తాను యజ్ఞము చేయుచున్నప్పుడు తన కుమార్తె సతీదేవిని, అల్లుడైన శివుని ఆ యజ్ఞమునకు ఆహ్వానించలేదు. ఆ విషయము సతీదేవికి మిక్కిలి విచారము కల్గించెను. సతీదేవి శివునికి ఇష్టము లేకున్ననూ ఆ యజ్ఞమునకు వెళ్ళెను. సతీదేవి ఆమె తండ్రి దక్షునిచే ఘోరముగా అవమానింపబడి ప్రాణత్యాగము చేసెను.

ఈ విషయము తెలిసి దక్షుని శిరస్సు ఖండించి సతీదేవి శరీరమును చేతులయందుంచుకొని తాండవము చేయుచుండెను. శివుని శాంతింపజేయుటకు విష్ణుమూర్తి సతీదేవి శరీరమును ఖండించెను. అవి 18 భాగములై భారతదేశములోని వివిధ ప్రదేశములందు పడెను.

ఆ ప్రదేశములే శక్తి పీఠములుగా పిలువబడుచున్నవి. అష్టాదశ శక్తి పీఠ స్తోత్రము ఆది శంకరాచార్యుల వారిచే రచించబడినది. శక్తి పీఠముల పేర్లు, ఇందలి దేవతల పేర్లు, పడిన శరీర భాగముల వివరములు ఈ స్తోత్రములో వివరింపబడినవి.

– – – = – – –

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

అష్టాదశ శక్తి పీఠాలు



- - -===- - -

లంకాయాం శాంకరీదేవీ, కామాక్షీ కంచికాపురే, ప్రద్యుమ్నే శృంఖలాదేవీ,
చాముండా క్రౌంచపట్టణే, అలంపురే జోగులాంబా, శ్రీశైలే భ్రమరాంబికా,
కోల్హాపురే మహాలక్ష్మీ, మాహుర్యే ఏకవీరికా, ఉజ్జయిన్యాం మహాకాళీ,
పీఠిక్యాం పురుహూతికా, ఓఢ్యాయాం గిరిజాదేవి, మాణిక్యా దక్షవాటికే,
హరిక్షేత్రే కామరూపా, ప్రయాగే మాధవేశ్వరీ, జ్వాలాయాం వైష్ణవీదేవీ,
గయా మాంగల్యగౌరికా, వారాణస్యాం విశాలాక్షీ, కాష్మీరేషు సరస్వతీ.
అష్టాదశ సుపీఠాని యోగినామపి దుర్లభమ్॥

- - -===- - -

శ్రీ శంకరాచార్య విరచిత

అష్టాదశ శక్తి పీఠ స్తోత్రము - భావార్థముతో.



లంకాయాం శాంకరీదేవీ,

(త్రింకోమలి, శ్రీలంకలో శాంకరీదేవి)

పడిన శరీర భాగము – "మొల"

ధ్యానం

01. శ్రీ సతీ శాంకరీదేవి త్రింకోమలి పురస్థితా।
ఉత్తమాంగ ప్రభాగౌరీ భక్తకామ ఫలప్రదా॥

– – – = = = – – –



కామాక్షీ, కంచికాపురే

(కంచి, తమిళనాడు లో కామాక్షీదేవి)

పడిన శరీర భాగం – "వీపు"

ధ్యానం

02. కాంచీపురాశ్రితే దేవీ కామాక్షీ సర్వమంగళా।
చింతాతన్మాత్ర సంతుష్టా చింతితార్థఫల ప్రదా॥





ప్రద్యుమ్నే శృంఖళాదేవీ,

(గుజరాత్ లోని ప్రద్యుమ్నంలో శృంఖళాదేవి)

పడిన శరీర భాగం – "**ఉదరం**"

ధ్యానం

03. ప్రద్యుమ్నే వంగరాజ్యాయాం శృంఖలా నామ భూషితే
విశ్వ విమోహితే దేవీ శృంఖలా బంధనాశనీ॥

– – – = = = – – –



చాంముండా క్రౌంచపట్టణే

(మైసూరు (కర్ణాటక)లో చాముండేశ్వరీదేవి)

పడిన శరీర భాగం – "శిరోజాలు"

ధ్యానం

04. క్రౌంచపుర స్థితమతా చాముండా దుష్టనాశనీ।
సర్వసిద్ధి ప్రదాదేవి భక్తపాలన దీక్షితా॥

– – – === – – –



అలంపురే జోగులాంబా,

(అలంపూర్ (ఆంధ్రప్రదేశ్)లో జోగులాంబాదేవి)

పడిన శరీర భాగం – "**పై పలు వరుస**"

ధ్యానం:

05. జోగులాంబా మహాదేవీ రౌద్రవీక్షణ లోచనా।
అలంపురీ స్థితా మాతా సర్వార్థ ఫల సిద్ధిదా॥

– – – === – – –



శ్రీశైలే భ్రమరాంబికా,

(శ్రీశైలంలో భ్రమరాంబికాదేవి)

పడిన శరీర భాగం – "మెడ"

ధ్యానం:

06\. శివపార్శ్వ స్థితామాతా శ్రీశైలే శుభ పీఠకే।
భ్రమరాంబా మహాదేవి కరుణారస వీక్షణా॥

– – – === – – –



కొల్హాపురే మహాలక్ష్మి

(కొల్హాపురం (మహారాష్ట్ర)లో మహాలక్ష్మి)

పడిన శరీర భాగం – " **కన్నులు** "

ధ్యానం

07. మహాలక్ష్మ్యభిదా దేవీ కర వీర పుర స్థితా।
పురుషార్థ ప్రదామాతా సంపూర్ణామృత వర్షిణీ॥

– – – === – – –





మాధుర్యే ఏకవీరికా

(నాందేడ్ (మహారాష్ట్ర)లో ఏకవీరాదేవి)

పడిన శరీర భాగం – "**కుడి చేయి**"

ధ్యానం:

08. ఏకవీరా మహాశక్తి మాహుగ్రామ గుహస్థితా।
భవానీ వీర విఖ్యాత ధర్మ రక్షణ తత్పరా॥

– – – === – – –





ఉజ్జయిన్యాం మహాకాళిం

(ఉజ్జయినీ (మధ్యప్రదేశ్)లో మహాకాళీదేవి)

పడిన శరీర భాగం – "పై పెదవి"

ధ్యానం

09. ఉజ్జయిన్యాం మహాకాళీ మహాకాళేశ్వరీశ్వరీ।
క్షిప్రా తీరస్థితామాతా వాంఛితార్థ ప్రదాయినీ॥

– – – === – – –



పీఠికాయాం పురుహూతికా,

(పిఠాపురం (ఆంధ్రప్రదేశ్)లో పురుహూతికాదేవి)

పడిన శరీర భాగం – "ఎడమ చేయి"

ధ్యానం:

10. పురుహూతీ సతీమాతా పీఠికాపుర సంస్థితా।
పుత్రవత్పాలితా దేవీ భక్తానుగ్రహదాయినీ॥

– – – === – – –





ఓఢ్యానే గిరిజాదేవీ

(కటక్ (ఒరిస్సా)లో గిరిజాదేవి)

పడిన శరీర భాగం – " బొడ్డు "

ధ్యానం

11. ఓఢ్రదేశే భువనేశీ గిరిజానామా సంస్థితా।
పాలికాఖిల లోకానాం పల్లవారుణ పాణినా॥

– – – === – – –



మాణిక్యా దక్షవాటికే

(ద్రాక్షారామం (ఆంధ్రప్రదేశ్) లో మాణిక్యాంబాదేవి)

పడిన శరీర భాగం = "ఎడమ చెంప"

ధ్యానం

12. దక్షవాటీ స్థితా శక్తీః విఖ్యాతా మాణిక్యాంబికా।
వరదా శుభదాదేవీ భక్త మోక్ష ప్రదాయినీ॥

– – – === – – –



హరిక్షేత్రే కామరూపా

(గౌహతి (అస్సాం)లో కామరూపాదేవి)

పడిన శరీర భాగం – "యోని"

ధ్యానం

13. కామరూపిణి విఖ్యాతా హరిక్షేత్రే సనాతనీ।
యోని ముద్రాత్రి ఖండేశీ మాసే మాసే నిదర్శితా॥

– – – === – – –



ప్రయాగే మాధవేశ్వరీ,

(ప్రయాగ (ఉత్తర ప్రదేశ్)లో మాధవేశ్వరీదేవి

పడిన శరీర భాగం – "చేతి వ్రేళ్ళు"

ధ్యానం

14. మాధవేశ్వరీ మాంగళ్యా ప్రయాగ స్థల వాహినీ।
త్రివేణీ సంగమే తీరే భక్తి ముక్తి ప్రదాయినీ॥

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





జ్వాలాయాం వైష్ణవీ దేవీ,

(జ్వాల (హిమాచల ప్రదేశ్) వైష్ణవీదేవి)

పడిన శరీర భాగం – "శిరస్సు"

ధ్యానం

15. తుహినాద్రి స్థితామాతా జ్వాలాముఖీతి విశ్రుతా।
జ్వాలామాలా ప్రభాదేవీ జ్ఞాన వైరాగ్య వర్ధినీ॥

– – – === – – –

Kiron Type Institute





గయా మంగళ్యగౌరికా

(గయ (బీహార్)లో మాంగళ్యగౌరీదేవి)

పడిన శరీర భాగం – "**వక్ష భాగం**"

ధ్యానం:

06. సర్వ మంగళ మాంగళ్యా గయా మాంగళ్య గౌరికా।
ఆర్థదా మోక్షదా దేవీ అక్షయ్య ఫలదాయినీ॥

– – – === – – –

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్





వారాణస్యాం విశాలాక్షీ

(వారణాసి (ఉత్తర ప్రదేశ్)లో విశాలాక్షీదేవి)

పడిన శరీర భాగం – "మణికట్టు"

ధ్యానం

17. విశాలాక్షి దేవి విఖ్యాత వారణాశ్యాం శివాంతికే।
నిరతాన్న ప్రదాత్రీచ నిర్భాగ్య జనతోషిణీ॥

– – – === – – –

Kiron Type Institute



కాశ్మీరేషు సరస్వతీ,

(కాశ్మీరు లో సరస్వతీదేవి)

పడిన శరీర భాగం – "**కుడి చేయి**"

ధ్యానం

18. జ్ఞాన ప్రదా సతీమాతా కాశ్మీ రేతు సరస్వతీ।
మహావిద్యా మహామాయా భక్తి ముక్తి ప్రదాయినీ॥

– – – === – – –

అష్టాదశ సుపీఠేషు యోగ విద్యాన నిర్మితమ్
తాం స్మరణ మాత్రేన మృత్యు దారిద్ర్య నాశనం।
సాయంకాలే పఠేన్నిత్యం సర్వశత్రు వినాశనమ్
సర్వ వ్యాధి హరం పుణ్యం సర్వ సంపత్కరం॥

- - - - - - -

ఈ అష్టాదశ పీఠములను స్మరించినంత మాత్రమనే మృత్యువు, దారిద్ర్యం దరి చేరవు. ఈ స్తోత్రాన్ని ప్రతీరోజూ సాయంకాలం పఠించు చున్నట్లయితే శత్రు బాధలు, సర్వ వ్యాధులు నశించును. సర్వ శుభములు చేకూరును.

శుభం



ఆపాతాళ నభః స్థలాన్త భువన బ్రహ్మాండ మావిస్పురత్
జ్యోతిః స్పాటిక లింగ మౌళి విలసత్ పూర్ణేందు వాన్తామృతైః
అస్తోకాప్లుతమేకమీశమనిశం రుద్రాను వాకాఞ్జపన్
ధ్యాయేదీప్సితసిద్ధయే ధ్రువపదం విప్రో ఽభిషించే చ్ఛివమ్॥



అవిఘ్నమస్తు



సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A.,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి. -944 044 9650, 994 994 1430)